

30న అంగన్‌వాడీలకు మద్దతుగా ప్రదర్శన

నెల్లూరు :అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఈ నెల 30వ తేదిన నగరంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన,ర్యాలీ నిర్వహించాలని ప్రజా సంఘాల ప్రతినిధులు తీర్మానించారు. ఆదివారం నగరంలోని పూలే దంపతుల విగ్రహం సెంటర్ సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవన్‌లో ప్రజాసంఘాల ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐద్వా సంఘం నగర కమిటీ నాయకురాలు కత్తి పద్మ అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న నిరవదిక సమ్మెకు ప్రజాసంఘాలు ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌భీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బిపి నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.హర్ష, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె ఫయాజ్ ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

వైసిపిలో టిక్కెట్ల కీచులాట..!

వైసిపిలో ఎన్నికలు సమీపించేకొద్ది టిక్కెట్ల కీచులాట సాగుతోంది. ఇప్పటికే ప్రజా మద్దతు లేని పలువురు ఎంఎల్‌ఎలపై వైసిపి అధిష్టానం సీరియస్‌గా ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు ఎంఎల్‌ఎలు పార్టీ వీడి వెళ్లిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు ప్రస్తుత ఎంఎల్‌ఎల టిక్కెట్లకు గ్యారంటీ కనిపించడం లేదు. ఇప్పటికే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కొందరికి టిక్కెట్ ఇవ్వలేనని, అందరూ తనవాళ్లేనని చెప్పారు. ఎవరు ఉంటారు, ఎవరు ఊడుతారో తెలియని పరిస్థితులున్నాయి. ఇదిలా ప్రస్తుత మూడు నియోజవర్గాల్లో అభ్యర్థులను మార్చాలని ఎంపి అభ్యర్థి అధిష్టానికి చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఈ సీట్లు మార్చకుంటే తాను ఎంపిగా పోటీయచేయనని తెగేసి చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జనవరి 2న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా నేతలతో ప్రత్యేకంగా బేటి కానున్నట్లు తెలిసింది.

- మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలని పట్టు
- 2న జిల్లా నేతలతో జగన్ ప్రత్యేక భేటి
- ఆసక్తిగా వైసిపి రాజకీయం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

2024 ఎన్నికల సమీపిస్తున్నవేళ వైసిపిలో రాజకీయాలు ఊపందుకున్నాయి. రానున్న ఎన్నికల్లో ఆపార్టీకి విజయం అవసరం కావడంతో గెలుపుగుర్రాలను చూస్తున్నారు. నాలుగేళ్ల ఎంఎల్ఎల పనితీరును పట్టి టిక్కెట్లు కేటాయిస్తారని ఆపార్టీ అధిష్టానం చెబుతోంది. అందులో బాగంగా ఇప్పటికే పలువురు ఎంఎల్ఎల పనితీరు సరిగాలేదని చెప్పింది. ఇటీవల వైసిపి నుంచి వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్ఎలు వెళ్లిన విషయం తెలిసిందే. టిడిపి వైపు మొగ్గుచూపారు. గత ఎన్నికల్లో కడప తర్వాత వైసిపికి బలమైన జిల్లా నెల్లూరు. ఇక్కడ నుంచి వందశాతం ఫలితాలు సాధించారు. ఇటీవల ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, ఎంఎల్ఎల పనితీరుబాగులేదని ఆయా సర్వేల్లో తేలియన విషయం తెలిసింది. అప్పటి నుంచి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ గెలుపే ధ్యేయంగా ఆపార్టీ అధిష్టానం వ్యూహం రచిస్తోంది. అందులో భాగంగా కొందరు ఎంఎల్ఎలను మార్పుచేస్తారని ప్రచారం సాగుతోంది. ఎక్కడ నుంచి ఎవరిని ఇంటికి పంపుతారు.. ఏం జరుగుతుందనే విషయాలపై ప్రజల్లోనూ, ఆపార్టీ నేతల్లో ఆసక్తి నెలకుంది.

మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలని..!

వైసిపిలో రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీచేయనున్నారు. ఇప్పటికే ఆయనే అభ్యర్థిగా

ఉంటారని పార్టీనేతలు ప్రచారం చేస్తున్నారు. వేమిరెడ్డి కూడా తానే అభ్యర్థినని ప్రకటించి ప్రచారం చేస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయన రాజకీయ వ్యూహాలు రచిస్తున్నారు. ఎనిమిది నియోజవర్గాల్లో బలమైన అభ్యర్థులుంటే తాను గెలిపించుకుంటానని, అవసరమైన ఆర్థిక బలం అందిస్తానని అధిష్టానికి చెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలో మూడు నియోజకవర్గాల్లో ఆపార్టీలో తీవ్రమైన విభేదాలు సాగుతున్నాయి. నెల్లూరు నగరం. కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో వైసిపిలో గ్రూపులు తారా స్థాయిలో ఉన్నాయి. నువ్వెంతంటే, నువ్వెంత అంటూ కత్తులు దూసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న వ్యక్తులు పోటీ చేస్తే ఓటమికి తప్పదని, వైసిపి నేతలే అందుకు కారణం అవుతారని ఆపార్టీలోకి కొందరు చెబుతున్నారు. నెల్లూరు నగరంలో ఎంఎల్ఏ అనిల్ కుమార్‌యాదవ్, ఆయన బాబాయ్ రూప్‌కుమార్ యాదవ్ మధ్య తీవ్రమైన విభేదాలున్నాయి. సిఎం చెప్పినా చక్కబడలేదు.దీనితోపాటు, అనిల్‌కు వ్యతిరేకంగా మరికొందరు వైసిపి నేతలు మాట్లాడుతున్నారు. కావలి నియో జవర్గంలో ఎంఎల్ఏ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి మధ్య విభేదాలు చక్కబడడం లేదు. ఉదయగిరిలో మేకపాటి రాజారెడ్డితో ఐదుగురు నియోజవర్గ నేతలు కత్తులు దూస్తున్నారు. పార్టీ పెద్దలు నచ్చచెప్పినా సర్దుబాటు కావడం లేదు. ఈ మూడు నియోజవర్గాల్లో సిఎం, విజయసాయిరెడ్డితోపాటు మరికొందరు పెద్దతు రాజీచేసే ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో తాను ఎంపిగా పోటీ చేయాలంటే ఈ మూడు చోట్ల అభ్యర్థులను మార్పుచేయాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని తెలుస్తోంది. ఇదిజరగక్కపోతే తాను ఎంపిగా పోటీచేయలేనని చెప్పినట్లు ఆపార్టీ వర్గాల ద్వార తెలుస్తోంది. దీంతో వైసిపిలో కీచులాట తారాస్థాయికి చేరింది.

2న సిఎంతో జిల్లా నేతల భేటి

జిల్లాలో నెలకున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి, జనవరి 2న తాడేపల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జిల్లా నేతలతో ప్రత్యేకంగా భేటి కానున్నట్లు తెలిసింది. ఇప్పటికే సమాచారం ఇచ్చారు. పార్టీ గెలుపునకు ఉన్న అవకాశాలు, అభ్యర్థులు, నేతల మధ్య విభేదాలు తదితర విషయాలను నేరుగా సిఎం మరో సారి నేతలతో మాట్లాడుతారని తెలుస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి. ఈ పరిణామాలు ఆపార్టీ నేతల్లో ఆందోళన కలిగిస్తోంది.

ప్రజా సమస్యలపై పోరాటాలకు

సమగ్ర ప్రణాళిక రూపకల్పన : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా పోరాటాలు చేయాలని సిపిఎం కార్యకర్తల వర్క షాపులో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం వేదాయ పాళెంలోని రూరల్ సిపిఎం కార్యాలయం (మన్సూర్ భవన్)లో సిపిఎం కార్యకర్తల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్కషాపుకు కొండా ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రూరల్ ప్రాంతంలో వేలాది మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందన్నారు. వర్క్ షాప్ లో అన్ని డివిజన్ నుండి శాఖల నుండి వచ్చిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు వారి వారి డివిజన్లో ఉన్న ప్రజా సమస్యలపై ప్రసంగించారు. రాబోయే కాలంలోఅన్ని డివిజన్లో ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పోరాటం నిర్వహించాలని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కిన్నెర కుమార్, రూరల్ కమిటీ సభ్యులు కె. సతీష్, వి. శ్రీనివాసులు, ఈ ఎస్ బాబు, బి. నాగేశ్వరావు, ఎం. సుధాకర్, ఎస్ డి రఫీ, ఎస్.కె ఖలీల్ పార్టీ శాఖ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజలపై అప్పుల భారాలు : కాంగ్రెస్

నెల్లూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అప్పుల భారాలను మోపుతున్నాయని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు రాష్ట్రానికి నష్టం చేకూర్చే విధంగా పాలన సాగిస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వల్లి అన్నారు. ఆదివారం నగరంలోని ఇందిరాభవన్‌లో జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ, మండల స్థాయి సమన్వయ సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ మస్తాన్ వలీ మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వి.శేషారెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి లేల్లపల్లి. సురేశ్‌బాబు,డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి.బాల సుధాకర్, గోపాలరెడ్డి,నగర అధ్యక్షుడు షేక్.ఫయాజ్ ఉన్నారు.

కష్టజీవుల ముద్దుబిడ్డ జెడ్డా మస్తానయ్య

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి -కొడవలూరు : కష్టజీవుల కోసం కడవరకు నిలిచిన వ్యక్తి జెడ్డా మస్తానయ్య అని సిపిఎం జిల్లా మూలం రమేష్ పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నేత, మాజీ మండల అధ్యక్షుడు జెడ్డా మస్తానయ్య రెండో వర్ధంతి సభ యల్లాయపాలెంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరయ్యారు. తొలుత మస్తానయ్య స్థూపానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం సిపిఎం శాఖ కార్యదర్శి వడ్లపూడి నరసయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో మూలం రమేష్ మాట్లాడారు. మస్తానయ్య కడవరకు కష్టజీవుల కోసం, పేదల కోసం కడవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాటాలు చేశారన్నారు. అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రజలపక్షాన నిలబడ్డారన్నారు. పేదలందరికీ భూమి, కూడు, గూడు కావాలని, అందరికీ విద్య, వైద్యం కావాలని అనేక పోరాటాలు చేశారన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస కూలి కావాలని పోరాటాలు చేశారన్నారు. కోవూరు ప్రాంతంలో కమ్యూ నిస్టు ఉద్యమం విస్తరించడానికి తన వంతు కషి చేశాడని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నల గడ్డ వెంకమ్మ రాజు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిపిఎం జిల్లా నాయకులు తుళ్లూరు గోపాల్, కొడవలూరు మండల కార్యదర్శి గోనె దయాకర్, కోవూరు మండల కార్యదర్శి గండవరం శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పోతు గుంట దేవ కుమారి, వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు బి పెద్దబ్బాయి, భూలోకం కాం తారావు, ఎస్‌కె మహబూబ్ బాషా, బెల్లంకొండ నాగమ్మ, మాబు హజరత్ అమ్మ భూలోకం, అశోక్ మస్తానయ్య, పరుశురాం, కాకి శివయ్య, సతీమణి లక్ష్మమ్మ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్థూపానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నేతలు

'సిఎంఆర్' బైక్ విజేత పద్మావతి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : చందన సిఎంఆర్ క్రిస్మస్ న్యూ ఇయర్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బంపర్ డ్రాను తీశారు. ఐదుగురు విజేతలకు గ్రైండర్స్ ,మిక్సీ ,కుక్కర్, ఇండక్షన్ స్టే, కడాయి విక్కీ డ్రాలో టీవీఎస్ మోటార్ బైక్ క్ లు బంపర్ డ్రా లో రెండు కార్లను విజేతలకు అందజేయనున్నారు రెండో వారం వీక్లీ కార్లను విజేతలకు అందజేయనున్నారు. రెండో వారం వీక్లీ డ్రాను ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జెడ్ శివప్రసాద్, డాక్టర్ ప్రసన్న తీశారు. నెల్లూరుకు చెందిన ఎస్. పద్మావతి కూపన్ నెంబర్: 4808 విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా జెడ్ శివప్రసాద్ మాట్లాడుతూ నెల్లూరు పట్టణంలో సీఎంఆర్ ఖరీదైన బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. సి ఎం ఆర్ అధినేత శ్రీ దువ్వూరి శ్రీనివాసులు రావు మాట్లాడుతూ నెల్లూరు ప్రజలకు అత్యంత తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలు బంగారు ఆభరణాలు అందజేస్తున్నామన్నారు.రాజీ యాడ్స్ మోపూరు పెంచలయ్య మేనేజర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

విజేతను ప్రకటిస్తున్న దృశ్యం

ఎంఎల్ఏ మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీగా నియమితులైన వలేటివారి పాలెం మండలం బడేవారి పాలెం గ్రామానికి చెందిన నల మోతు చంద్రమౌళి ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించినందుకు ఆయన ధన్యవాదాలు తెలి పారు. వలేటివారిపాలెం మండలం వైసిపి నేతలు ఇంటూరి హరిబాబు, గోవిందయ్య, బాబురావు ఉన్నారు.

టిడిపికి అండగా నిలవండి :ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :2024 జరిగే ఎన్నికల్లో టిడిపిని ఆదరించండి అని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 22వ వార్డులో సుల్తాన్ మోహిద్దీన్ నగర్‌లో ఆదివారం ఉదయం నిర్వహించారు. మొదటగా 22వ వార్డు నాయకులు, కార్యకర్తలు ఇంటూరి నాగేశ్వరావుకి ఘనస్వాగతం పలికారు. నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టో కు సంబంధించిన కరపత్రాలను పంచారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు భాస్కరుని సుధాకర్, నాయకులు రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, షేక్ షాకీర్, షేక్ కరిముల్లా, షేక్ ఆల్ భాష, పఠాన్ యస్దానిఖాన్, షేక్ నిషాద్, సయ్యద్ సర్దార్ ఉన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం నుంచి స్థానిక అధికారులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గుడ్లూరు ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించారు.

ఆసక్తికరంగా రాజకీయ ప్రత్యర్థుల పర్యటన

తోటపల్లిగూడూరు : మండలంలో ఆదివారం ఓ ఆసక్తికరగ పరిణామం చోటు చేసుకొంది. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహ న్ రెడ్డి ఇరువురు రాజకీయ బ ద్ద విరోధులు అనే విషయంతెలిసిందే. వారిద్దరూ ఒకే రోజు ఒకే మండలంలో పర్యటించారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి వివిధ అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం గావించేందుకు వరిగొండ పం చాయతీలో విస్తతంగా పర్య టించగా, మాజీ మంత్రి చంద్ర మోహన్ రెడ్డి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమాన్ని పురస్కరించుకొని తో టపల్లి, విలుకానిపల్లి పంచా యతీల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణం కోసం కీర్తిశేషులు అలంకారం కోటం రాజు భార్య వరలక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు అలంకారం బ్రదర్స్ రూ. 25, 525 ఎంఎల్ఏ ఎం మహీధర్‌రెడ్డి సమక్షంలో జనార్ధన స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి బైరాగి చౌదరి , కమిటీ చైర్మన్ రావుల కొల్లు బ్రహ్మానందంకు అందజేశారు. ఎంఎల్ఏ వారిని అభినందించారు. అలంకారం కోటంరాజు కుమారుడు అలంకారం విజయకుమార్, ఉపాధ్యాయులు కష్ణారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచా యతీలో మంత్రి పలు అభివద్ధి పనులను ప్రా రంభించారు. అయన మాట్లా డుతూ గత టిడిపి పాలకుల హయంలో కుంటు పడిన ఆంధ్రప్రదేశ్ ను మళ్ళీ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి గాడిలో పెట్టారన్నారు. వరిగొం డ గ్రామంలో విస్తతంగా పర్యటించి 3 కోట్ల 15 లక్షల వ్యయం తో నిర్మించిన పలు అభివద్ధి కా ర్యక్రమాలకు మంత్రి గోవర్ధన్ రెడ్డి ప్రారంభోత్సవా లు చేశారు.. వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైసీపీ నాయకులు చిల్ల కూరు సుధీర్ రెడ్డి, గూడూరు విష్ణుమోహన్ రె డ్డి, ఎంపీపీ స్వర్ణలత ఉన్నారు.

యువత క్రీడాస్ఫూర్తిని చాటాలి : ఆదాల

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :యువతలో క్రీడా స్ఫూర్తిని చాటేందుక ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడలకు ప్రభుత్వ శ్రీకారం చుట్టిందని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర " కార్యక్రమానికి మద్దతుగా వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో "మారథాన్ వాక్ " కార్యక్రమం ఆదివారం నెల్లూరు ఆర్‌టిసి స్టాండ్ ఎదురుగా వున్న సర్వోదయ కాలేజ్ గ్రౌండ్ నుండి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ చేపట్టారు. జిల్లా యువజన విభాగం అద్యక్షుడు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి , జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి , నగర మేయర్ శ్రీమతి పొట్లూరి స్రవంతి , విజయా డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన ప్రదర్శన

నెల్లూరులో..

నెల్లూరు : అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గడిచిన 13 రోజుల నుంచి చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవదిక సమ్మెకు మద్దతుగా నగరంలో ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం సెంటర్‌లో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ, ఐద్వా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శెట్టిగుంటరోడ్డు ప్రాంతంలోని వి .యమ్. ఆర్.భవనం నుంచి ప్రదర్శన సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ కార్మికులు గత 13 రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మెను తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మరియు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం నగర కమిటీల ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరపురం విజయ డైరీ సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఐద్వా నెల్లూరు నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నచూపు జగన్ ప్రభుత్వం చూస్తుందని, గత 13 రోజుల నుండి లక్షలాది మంది మహిళలు రోడ్లమీదకు వచ్చి తమ సమస్యలు పరిష్కరించమని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటే జగన్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శైలజ, సుజాత మల్లెమ్మ ,స్వరాజ్యం , ఐద్వా నాయకులు మహమ్మద,షకీలా, లక్ష్మీ, పద్మ, ఖాదరమ్మ, మంజులమ్మ, రాజేశ్వరి , శెట్టిగుంటరోడ్డు ప్రాంతంలో వి .యమ్. ఆర్.భవనం నుంచి నిర్వహించిన కార్యక్రమంలో సి.ఐ.టి.యు.నగర కార్యదర్శి. జి.నాగేశ్వరావు. ఐద్వా. జిల్లా కార్యదర్శి. షేక్. మస్తాన్ బి.డి.వై.ఎఫ్.ఐ.నగర కార్యదర్శి. నరసింహ, చెంగయ్య.నాగయ్య.బి.రాంబాబు ఉన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ కొవ్వొత్తులతో ప్రదర్శన ఉలవపాడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రిస్మస్ సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. 13 రోజుల నుండి అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధికంగా సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి, కార్యకర్తలు ఎస్ గీత, జే వసంత, నాగమణి, తిరుపతమ్మ, ప్రవీణ వెంకటరమణమ్మ, సుల్తాన్ బీ సుస్మిత, అంగన్వాడి పాఠశాల పిల్లలు నిషిత, లెహన్స్, లాస్య, చెర్రీ,మోక్షజ్ఞ, అఖిల్, జోషఫ్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలని పరకండపాడు గ్రామంలో అంగన్వాడి మెయిన్ సెంటర్లో టీచర్లు ఆయాలు వాళ్ల పిల్లలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పిల్లలు జగన్ మామ కి క్రిస్టమస్ పండగ శుభాకాంక్షలు అంటూ నిరసన తెలిపారు. వెంటనే క్రిస్మస్ పండుగ కానుకగా టీచర్లకు జీతాలు పెంచి సమ్మె విరమింప చేయండి. మేము మా టీచర్లు లేనందువల్ల చాలా బాధపడుతున్నాం. త్వరగా సమస్య పరిష్కారం చేయండి. అని పిల్లలు గ్రామంలో ప్లకార్డులతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

ఉలవపాడులో..

గుడ్లూరులో..

'అనిల్' రాకతో పుకార్లు..

ఎంఎల్ఏ మహీధర్‌రెడ్డితో ఏకాంత భేటి
-మాజీ మంత్రి కందుకూరులో పోటీ చేస్తారని ప్రచారం

మహీధర్ రెడ్డితో కలిసి ఉన్న అనిల్ కుమార్ యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ మంత్రి, నెల్లూరు సిటీ వైసిపి ఎంఎల్ఏ పి అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం కందుకూరు రావడంతో నియోజకవర్గ రాజ కీయాల్లో పెద్ద ఎత్తున పుకార్లు చెల్లారేగాయి. మధ్యాహ్నం 1.00 గంటకు కందుకూరు వచ్చిన అనిల్ కుమార్ యాదవ్ ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. అర్ధగంటకు పైగా మహీధర్ రెడ్డితో అనిల్ కుమార్ యాదవ్ చర్చలు జరిపారు. ఆ సమయంలో వారిద్దరే ఉన్నారు. ఇతరులు ఎవరిని లోపలికి రానివ్వలేదు. ఆ తర్వాత మహీధర్ రెడ్డి తన కార్యాలయం వెలుపల ఉన్న యాదవ సామాజిక వర్గ ప్రముఖులను అనిల్ కుమార్ యాదవ్‌కు పరిచయం చేశారు. ఆ వెంటనే అనిల్ కుమార్ యాదవ్ కావలికి వెళ్లిపోయారు. అనిల్ కుమార్ యాదవ్ కావలిలో ఆ నియోజకవర్గ అధికార పార్టీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కలిశారని తెలిసింది. కందుకూరు నియోజ కవర్గంలో వచ్చే శాసనసభ ఎన్నికలకు వైసిపి అభ్యర్థి ఎవరు అనే అంశంపై వారం రోజులుగా రకరకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మానుగుంట మహీధర్ రెడ్డి నియోజకవర్గ అధికార పార్టీలో మంచి పట్టు కలిగి ఉన్నప్పటికీ ఆయనకు స్థానచలనం తప్పదనే పుకార్లు ప్రచారంలో ఉన్నాయి. ఆయన కందుకూరు నియోజకవర్గంలో సొంత వర్గంతో పాటు నాలుగు సార్లు ఎంఎల్ఏగా గెలిచిన చరిత్ర ఉంది. మంచి వ్యకిగా మహీధర్ రెడ్డికి గుర్తింపు లేకపోలేదు. కావలి నియోజక వర్గంలో వైసిపి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఈ సారి మహీధర్ రెడ్డిని అధిష్టానం అక్కడ నుంచి పోటీకి దింపుతుందనే ప్రచారం సాగుతోంది. కందుకూరు నియోజకవర్గ నుంచి అనిల్ కుమార్ యాదవ్ కానీ, కనిగిరి శాసనసభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవను గానీ పోటీకి దింపుతారని ప్రచారం ఉంది. కందుకూరు నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి. కనిగిరిలో పోటీ చేయకముందు బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు నియోజ కవర్గం నుంచి వైసిపి తరపున ప్రయత్నించారు. ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా 1989లో మోరబోయిన మాలకొండ యాదవ్ కందుకూరు నుంచి పోటీ చేసి మహీధర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.ఈ నేపథ్యంలోనే అనిల్ కుమార్ కందుకూరు రాకతో ఒక్కసారిగా ఊహాగానాలు నెలకొన్నాయి. ప్రత్యేకించి టిడిపి శ్రేణులు అనిల్ రాకపై ఆరా తీయడం కనిపించింది. కందుకూరు నియోజకవర్గానికి అనిల్ కుమార్ యాదవ్ గానీ, బుర్రా మధుసూదన యాదవ్‌ను గానీ దింపుతారని ప్రచారం కొన్ని రోజులుగా తెలుగుదేశం శ్రేణులే చేస్తున్నాయి. అనిల్ కుమార్ యాదవ్ కందుకూరు ఎందుకు వచ్చాడనే విషయాన్ని వైసిపి శ్రేణులను అడగగా ఆయన ప్రయివేటు కార్యక్రమానికి వచ్చి ఎంఎల్ఏ మహీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారని చెబుతున్నారు. మహీధర్ రెడ్డి కార్యాలయానికి వచ్చిన అనిల్ కుమార్ యాదవ్‌ని లింగసముద్రం మండల పరిషత్తు అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య తో పాటు వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, వై నాగభూషణం శాలువాతో సత్కరించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని పెద్దపల్లెపాలెం గ్రామానికి చెందిన 12 కుటుంబాల ఆదివారం వైసిపి నుంచి టిడిపిలో ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో చేరారు. గ్రామానికి చెందిన తంబు శీను, వల్లభోని మల్లికార్జున, వల్లభోని వెంకటేశ్వర్లు, కొక్కిలిగడ్డ ప్రసాద్, కొక్కిలిగడ్డ వెంకట్రావు, కొక్కిలిగడ్డ కష్ణారావు, నాయుడు రాజు, నాయుడు రాము, నాయుడు లక్ష్మణ్, నాయుడు సురేష్, పల్లెపాటి బాబులు, వల్లభోని నరసింహారావు పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ పార్టీ నాయకులు గొల్లపోతు యానాది, అమనగిరి వెంకటనారాయణ, కొక్కిలిగడ్డ సుబ్బయ్య, తంబు యానాది, వల్లభోని యానాది కోప్పాడి స్వాములు, గొల్లపోతు సుబ్రహ్మణ్యం, రాచగర్ల శివకుమార్, అమ్మనబ్రోలు శ్రీనివాసులు ఉన్నారు.

నెల్లూరు అర్బన్: 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డుకు చెందిన కుల్లూరు రాఘవేంద్ర రావు, మాజీ సర్పంచ్ కొండెపి భాస్కర్ రావు, తుపాకుల ప్రకాష్ వారి మిత్రబందం వైసిపిని వీడి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కండువాకప్పి తెలుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

500 మంది వైసిపిలో చేరిక

నెల్లూరు అర్బన్ :ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసిపి పదికి పది స్థానాల్లో మళ్లీ విజయం సాధిస్తుందని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి 500 మంది యువకులు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ వైసిపిలో చేరడం అభినందనీయమన్నారు.వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. స్టూడెంట్ యూనియన్ నేత మధు గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ యాదవుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరినవారిలో మౌనిష్ ,సునీల్, మహేష్, ప్రజిత్, ఆదర్శ్, హేమంత్, జీతూ, మహేష్, వంశీ తదితరులు ఉన్నారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని జనార్ధన స్వామి గుడి ఎదుట పేదలకు 1973-74 ఏడాది కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పది చదివిన పూర్వ విద్యార్థుల సౌజన్యంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలయ ఇఒ బైరాగి చౌదరి, చైర్మన్ రావులకొల్లు, బ్రహ్మానందం, పోలీస్ శాఖకు చెందిన ఎడ్వార్డ్ ,పూర్వ విద్యార్థులు ఉమామహేశ్వరరావు, అక్కల ఉమామహేశ్వరరావు, దోనవల్లి. రమేష్, షేక్. సందాని బాష, మంచిరాజు. మురళీ, బొమ్మిశెట్టి. కోటేశ్వరరావు, ఏకాంబరం. సత్యనారాయణ, గోనుగుంట. సుబ్రహ్మణ్యం, ఉరిమి. సుబ్బారావు పాల్గొన్నారు.

గుడ్లూరు : మండలంలోని రామాయపట్నం చర్చి పరిధిలో ఉన్న మూర్తిని పేట గిరిజన కాలనీ వాసులకి వెస్లీ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా వంద మందికి దుప్పట్లు, చీరలు ఆదివారం పంపిణీ చేశారు. గిరిజన కాలనీలో ఉర్దూలికి నిరుపేద కుటుంబాల వారిని ఎంపిక చేసి అందరికీ భోజనం ఏర్పాట్లు చేసి దుప్పట్లు చీరలు ఉచితంగా పంపిణీ చేశారు

ఎంఎల్ఏ 'మానుగుంట' క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :క్రిస్మస్‌ను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ క్రిస్టియన్ సోదరులకు ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఎంఎల్ఏ ఆకాంక్షించారు.

చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. క్రిస్మస్ పండుగను క్రిస్టియన్ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.

కులమత బేధం లేకుండా ప్రజలందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రేమ,కరుణ,సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కాకినాడలో 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరగనున్న 24వ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ మహాసభలకు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని (పెర్లో రమణారెడ్డి భవన్) సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ కోకన్వీనర్ చక్రి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. ఈ ఆత్మకూరు ప్రాంతంలోని విద్యార్థులు భారీగా హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కన్వీనర్ ఖాదర్‌భాషా, కార్తీక్, నాని, లోకేష్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : స్థానిక కసాయి వీధిలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.మవీన్, వై.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ 27, 28, 29 తేదీల్లో కాకినాడలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో మూడు రోజులపాటు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు పి జయంత్ కుమార్, సహాయ కార్యదర్శులు వి.అభి, పి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వైసిపి గెలుపు తథ్యం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్

ప్రజాశక్తి-కావలి : రానున్న 2024 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఎంపి స్థానంతో సహా, 10 ఎంఎల్ఎ స్థానాలు తప్పక గెలుస్తామని నెల్లూరు సిటీ ఎంఎల్ఎ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ జోస్యం చెప్పారు. ఆదివారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఇటీవల కావలిలో వైసిపి నిర్వహించిన "సామాజిక సాధికార బస్సు యాత్ర" జరిగినప్పుడు తాను తిరువన్నామలై వెళ్లి ఉన్నానని, హాజరుకాలేక పోయానని, అందువల్ల ఈ రోజు కావలి ఎంఎల్ఎ నివాసానికి వచ్చి, పలుకరించి వెళ్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : గీతా జయంతిని పురస్కరించుకొని కాలేరుగుంట గిరిజనులకు "సనాతన ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు, స్వీట్లు, గ్లాసులు పంచారు. కార్యక్రమంలో సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి.నారాయణరావు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన దాతలు సత్యదేవ్ (యు.ఎస్.ఎ.), డాక్టర్ లక్ష్మి నారాయణ మిత్ర బృందానికి (విజయవాడ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, కలం ట్రస్ట్ సాయి, చిలకపాటి శ్రీను యాదవ్, కిషోర్, శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-కావలి : స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీలో ఆదివారం కావలి మండల ఏపి టీచర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కావలి మండల అధ్యక్షునిగా కె.రామానాథరావు, ప్రధాన కార్యదర్శిగా బూచి మధుసూదన రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అన్నవరం హనుమకుమార్ తన అనుచరులతో ఎపిటిఎఫ్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, రఘునాథ రెడ్డి, గిరి, రాష్ట్ర కౌన్సిలర్ పువ్వాడ వెంకటేశ్వర్లు, గొట్టిల కృష్ణయ్య, జిల్లా నాయకులు వైవి .నాగేశ్వరావు, పెద్దసంఖ్యలో కావలి మండల టీచర్స్ ఎపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.సి. ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని బిసిఇఎస్ కార్యాలయంలో ఆదివారం బిసిఇఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిసి నాయకులు వి.మాధవ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నం.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు తుమ్మల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాశిలి.సురేష్, జిల్లా కోశాధికారి జి.వి.రత్నంలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ బిసిఎంప్లాయిస్ హక్కుల సాధనకు నిరంతరం పోటుపడుతున్నట్లు వ్యాఖ్యానించారు. బిసిఇఎస్ నాయకులు పి.చెన్నకృష్ణయ్య, ఎ.వెంకటేశ్వర్లు, పొన్నగంటి రమేష్, వి.వేణుగోపాల్, జి.నరసింహారావు, పి సుధాకర్, వై.రమణయ్య, రాజశేఖర్, వై.వి.రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ రిలీఫ్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : మిచౌంగ్ తుపాను బాధితులైన 45గిరిజన కుటుంబాలకు రెడ్‌క్రాస్ రిలీఫ్ కిట్లను పంపిణీ చేశారు. ఆదివారం చెరువుకట్ట సంఘం గిరిజన కాలనీలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన కుటుంబాలకు టార్పలిన్ పట్ట, సబ్బులు, షాంపూలు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులతో కూడిన హైజిన్ కిట్‌ను అందజేశారు. రెడ్‌క్రాస్ రిలీఫ్ టీమ్ ఇన్‌ఛార్జి కె.హరినారాయణరెడ్డి మాట్లాడారు. రెడ్‌క్రాస్ వలంటీర్లు అనిల్, ప్రసాద్, టీమ్ సివియర్స్ భార్గవ్, సుశాల్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఎస్ఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా వై.విజయ శంకర్ రెడ్డి (గీతాంజలి కాలేజ్ కరస్పాండెంట్, ఆంధ్రప్రదేశ్ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు) జనరల్ సెక్రటరీగా ఆర్.రమేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్, ట్రెజరర్‌గా క్రాంతి నారాయణరెడ్డి వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎ.మధుసూదన్ కుమార్, డి.రవీంద్రనాథ్, పి.మునికుమార్, ఫిజికల్ డైరెక్టర్, ఆర్గనైజ్ సెక్రటరీగా మల్లికా కార్తీకేయన్ సెక్రటరీగా బి.వెంకటేశ్వర్లు, వై.ఫణి ప్రియ కుమార్, వంశీకృష్ణ, ఎంపి గాంధీ, కె.మనీష్ కుమార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఎస్.ఒ ఆర్‌కె ఎతిరాజు, సూపరింటెండెంట్ విజయ్ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్, జిల్లా డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ల అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్లు తిరుపతయ్య, చంద్రశేఖర్, జిల్లా నలుమూలల నుండి విచ్చేసి వివిధ మండలాల ప్రెసిడెంట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మెంబర్లు అందరూ పాల్గొన్నారు. ఈ కమిటీని జిల్లా కమిటీ కన్వీనర్ శేఖర్ నియమించారు.

బాధితులకు కావ్యక్రిష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : ముసునూరులో ఇటీవల జరిగిన కత్తి దాడి ఘటనలో నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారు చికిత్స పొందుతున్న గదులకు వెళ్లి పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం, వసతులు కల్పించాలని డాక్టర్లను, హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను కోరారు. బాధితుల బంధువులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమంగా చెట్లు నరికివేత

ప్రజాశక్తి-కావలి : తమకు అనుభవం ఉన్న పట్టా భూమిలో 691 సర్వే నెంబర్‌లో మామిడి చెట్లను అక్రమంగా నరికి సిమెంట్ రోడ్డు వేస్తున్నారని ఇక్కడి న్యాయమని అడిగినా పట్టించుకోవడం లేదని బాధితులు దుగ్గిరాల ప్రసాద్ బాబు వాపోయారు. ఆదివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. అధికారులు స్పందించి తమ సెటిల్మెంట్ భూమిలో ఎలాంటి రోడ్డు నిర్మాణం చేపట్టకుండా అక్రమంగా చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రీ క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆదివారం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ క్రైస్తవ విభాగం ఆధ్వర్యంలో ప్రీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకును కత్తిరించి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నెలటూరి మల్లయ్య, దావులూరు దేవకుమార్, మునిలి కల్యాణ్, కులుపూరు అశ్విన్, బొట్టుగుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని కాంతినగర్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెఇఎం మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్, బిషప్ రెవ.గుండా శేఖర్, సునీత పెళ్లిండ్ల కాంతినగర్ క్రైస్తవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తుపాన్ బాధితులకు దుప్పట్లు చీరలు పంచారు. పాస్టర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మలబంటి.రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాస్టర్ ఏసురాజు, సంఘస్తులు పిల్లలు పాల్గొన్నారు.

మాలేపాటికి ఆహ్వానం

ప్రజాశక్తి-కావలి : పట్టణ టిడిపి క్రైస్తవులు ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడును పార్టీ కార్యాలయంలో కలిసి, సోమవారం జరగనున్న క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించారు. పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో చేయవలసిన కార్యాచరణపై కూడా చర్చించారు.

'కోవిడ్ జెఎన్-1' ప్రాణాంతకం కాదు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

కోవిడ్ జెఎన్ -1 వేరియంట్ ప్రాణాంతకం కాదని, అయినా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య తెలియజేశారు. గతంలో ప్రజలను భయాందోళనలకు గురి చేసిన కరోనా వేరియంట్ల కంటే తాజాగా కేరళ, తెలంగాణా రాష్ట్రాలలో కోవిడ్ జెఎన్ -1 వేరియంట్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో జిల్లా వాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో జిల్లాలో ఈ సరికొత్త వేరియంట్ కేసు నమోదైనట్లు కథనాలు వైరల్ కావడంతో అటు అధికారులు, ఇటు ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవిస్తుండటం, మంచు విపరీతంగా కురుస్తుండటం, ఈ మహమ్మారికి గురికాకుండా ఉండేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టరు ఎం.పెంచలయ్య మాటల్లో...

ప్రశ్న. జిల్లాలో కోవిడ్ జెఎన్-1 వేరియంట్‌కు సంబంధించిన కేసు ఒకటి నమోదైనట్లు సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. ఇది ఎంత వరకు నిజం. అసలు ఈ వేరియంట్‌కు సంబంధించిన కేసు జిల్లాలో గుర్తించారా..?

జవాబు. నగరంలో తొలి కరోనా కేసు నమోదైందంటూ సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. ఈ సమాచారం తెలిసిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది స్పందించి, విచారణ చేపట్టడా అది కేవలం ఎవరో గుర్తు తెలియని వారు, ఆకతాయిలు సోషల్ మీడియాను వేదికగా తీసుకొని నగరంలో తొలి కరోనా కేసు అంటూ కొన్ని వాట్సప్ గ్రూపులలో కథనాలు ప్రచురించినట్లు నిర్ధారించామన్నారు. సున్నితమైన అంశాలపై అవగాహన లేకుండా సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేయవద్దన్నారు. జిల్లాలో ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని వైద్యాధికారులు అందరూ అప్రమత్తంగానే ఉన్నారని ప్రజలు ప్రశాంతంగా ఉండాలన్నారు. కోవిడ్ తొలి దశ, రెండవ దశలో ప్రజలకు సరైన అవగాహన, జాగ్రత్తలు తీసుకోకపోవడం కారణంగా అనేక మంది మృత్యువాతపడ్డారన్నారు. ఏదేమైనాప్పటికీ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భౌతిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలని, జనసమర్ధత ఎక్కువగా ఉన్న ప్రదేశాలల్లో ఎక్కువ సమయం గడపరాదన్నారు. ఏదైనా అనుమానం వచ్చిన వెంటనే వైద్యుడిని సంప్రదించి, డాక్టరు సూచనల మేరకు మందులు వాడుకోవాలని, కోవిడ్ జెఎన్-1 నిర్ధారణ పరీక్షలు అవసరమైన కిట్లను ప్రభుత్వ వైద్యశాలలో సిద్ధంగా ఉంచామన్నారు. ఈ వేరియంట్ నిర్ధారణ అయిన వారు గతంలో వలే క్వారంటైన్‌లో ఉండాలి.

ప్రశ్న. జిల్లాలో చలి తీవ్రత ఇప్పుడిప్పుడే పెరుగుతుంది. ఉదయం 8 గంటల వరకు మంచు ఎక్కువగా కురుస్తుంది. ఈ సీజన్‌లో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు వంటివి వచ్చే అవకాశాలున్నాయి. వీటిని నివారించేందుకు ప్రజలు ఎటువంటి చర్యలు తీసుకోవాలి..?

జవాబు. ఈ చలికాలంలో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు విజృంభించేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. కారణం ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాల వల్ల నీరు కలుషితం కావడమే కాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచిన కారణంగా విషజ్వరాలకు కారణమైయ్యే దోమలు పెరిగేందుకు అవకాశం ఉంది. ఈ జ్వరాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నాం. ఫీవర్ సర్వేలో జ్వర పీడితుల సంఖ్య నమోదైన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు అందజేస్తున్నాం. ఈ సీజన్‌లో వైరల్, డెంగీ జ్వరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు కాస్త అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇంటి చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. నిల్వచేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకుండా వేడిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలి. దోమతెరలు విధిగా వాడాలి. ఒకటి రెండు రోజుల కంటే ఎక్కువగా జ్వరం, ఫ్ల్యూ వంటి అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా మేరకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకొని మందులు వాడుకోవాలి.

ప్రశ్న . ఈ చలికాలం ప్రజలు ఎటువంటి వ్యాధలతో బాధపడుతారు. వాటి నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. ఈ కాలంలో మంచు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దానివల్ల ఆస్తమా, శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న వారు జాగ్రత్తగా వ్యవహరించాలి. కాచి వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలి. ఈ కాలం చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతుంటారు. వీరిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో ఉపిరితిత్తుల సమస్య ఉత్పన్నమవుతుంది. వృద్ధులు, పిల్లలు గట్టిగా దగ్గి గల్లను బయటకు తీసుకొచ్చే శక్తి లేకపోవడంతో ఊపిరితిత్తుల్లో గళ్ల చేరి ఇన్‌ఫెక్షన్ అధికమై తీవ్ర అనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది. చల్లటి గాలుల వల్ల ఆస్తమా సమస్యతో బాధపడుతున్న వారి శ్వాసకోశ నాళాలు కుంచుకుపోవడంతో ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా, నిర్లక్ష్యం చేసినా ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం జిల్లాలో కోవిడ్ కేసులు సంఖ్య పెరుగుతుంది. కోవిడ్ వైరస్ శ్వాసకోశ సంబంధిత వ్యాధి కావడంతో ప్రజలు కఠినతరమైన నియమాలు పాటించాల్సి ఉంది. వృద్ధులు మార్నింగ్ వాకింగ్ పేరుతో మంచు కురిసే సమయంలో ఆరుబయట తిరగటం మానుకోవాలి. మఫ్లర్లు, స్వట్టర్లు వాడుకోవాలి. పిల్లలను ఆరుబయట తిప్పకుండా జ్వరం, ఫ్ల్యూ వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చలికాలం వృద్ధులకు గుండె పోటు వచ్చే అవకాశం ఉంది. శరీర ఉష్ణోగ్రత తగ్గిన సమయంలో రక్తనాళాలు కుంచుకుపోతాయి. ఈ సమయంలో రక్తప్రసరణలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. చలికాలంలో అతిగా భోజనం చేయకుండా వీలైనంత తక్కువగా, ఎక్కువ సార్లు భోజనం చేయడం శ్రేయస్కరం.

ప్రశ్న. వృద్ధులు, పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పొందేందుకు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. రోగ నిరోధక శక్తి తగ్గిన సమయంలో అనారోగ్య సమస్యలు ఒక్కసారిగా బహిర్గతం అవుతాయి. ఈ సీజన్‌లో ఎక్కువగా శ్వాసకోస సంబంధిత వ్యాధులు బయట పడతాయి. శ్వాసకోశ నాళాల సామర్థ్యాన్ని కోల్పోవడంతో వైరస్ సులువుగా శరీరంపై దాడి చేస్తాయి. ఇమ్యూనిటీ సిస్టమ్‌ను పెంచుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. పోషక విలువల కూడిన ఆహారం తీసుకోవడం ఎంతో ఉపయోగకరం.

ముఖాముఖి

టిడిపి కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పెద్ద ఎత్తున ప్రీక్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి పూరందూరు సురేంద్ర బాబు అధ్యక్షత వహించారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసుప్రభువు గీతాలాపనలు, చిన్న పిల్లల నృత్యాలు అలరింపచేశాయి. ఫాదర్ జోసెఫ్, రెవరెంట్ బిల్లా విల్సన్ బాబులు దైవ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు పాస్టర్లకు చిరుకానుకగా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో పేద క్రిస్టియన్లు పండుగ చేసుకునేందుకు క్రిస్మస్ కానుకను అందించే వారమని వైసిపి ప్రభుత్వాన్ని దానిని ఆపేసిందని తెలిపారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన క్రిస్టియన్ సోదరుల ప్రార్థనలతో యేసు ప్రభువు ద్వారా చంద్రబాబుకు చల్లని దీవెనలు ఆశీర్వాదాలు అందాలని ఆకాంక్షించారు. పనభాక లక్ష్మీ మాట్లాడుతూ తన బాల్యంలో విద్యాభ్యాసం మొత్తం ఎబిఎం స్కూల్‌లో జరిగిందని ఈ ప్రీ క్రిస్మస్ వేడుకల ద్వారా తన బాల్యం మళ్ళీ గుర్తొచ్చిందన్నారు. అబ్దుల్అజీజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది రాజకీయాలకతీతంగా ప్రీ క్రిస్మస్ సంబరాలు నిర్వహించి పాస్టర్లను గౌరవించుకోవడం అదృష్టంగా భావిస్తామని తెలిపారు. మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, రాజా నాయుడు, పనబాక భూ లక్ష్మి, పాల్ కోటి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ నెలలో మహిళల కంట కన్నీరు..

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఉదయగిరి : పండుగ నెలలో మహిళల కన్నీళ్లను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొన్నదని ఒకపక్క రాజకీయం గందరగోళ పరిస్థితుల్లో నెలకొన్నదని ఒకపక్క అంగన్‌వాడీల సమ్మె, 26 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మె, నాలుగు రోజుల నుంచి జరుగుతున్న సర్వశిక్షణ విద్యాశాఖ చిరు ఉద్యోగులు రాష్ట్రంలో దాదాపు 30వేలమంది సమ్మె బాటలో ఉన్నారన్నారు. ఇంకా అనేక రంగాల వారు సమ్మె చేపడుతున్నారని తెలిపారు. వారందరి అభ్యర్థన పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి వారిని ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరిలో రాబోతుందని ఎప్పుడూ మా కోరికలు నెరవేరుస్తారని సమ్మెబాట కొట్టాల్సిన దుస్థితి నెలకొన్నదని ఉద్యోగంలో ఆవేదన చెందుతున్నారన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీలు రాష్ట్రంలో 18వేలమంది ఉన్నారని, నెల్లూరు జిల్లాలో 5,500 మంది పైగా ఉన్నారని 4,500 మంది ఈ సమ్మె బాటలో ఉన్నారన్నారు. నూటికి 99మంది పంచాయతీ మున్సిపల్ పనిచేసే కార్మికులు దళితులే ఉన్నారని వారికి 4నెలల నుండి చేసిన వేతనాలు రావడం లేదని వారికి రావాల్సిన బకాయిలు ఉద్యోగ భద్రత రెగ్యులరైజేషన్ తదితర అంశాలపై 26న రోడ్ ఎక్కడ ఉన్నారని ఇలాగే మరి కొందరు చేపడుతున్న సమ్మెళనాన్ని జగన్ ప్రభుత్వం మంచి మనసుతో వారి సమస్యలను ఆలోచించి పరిష్కరించాలన్నారు. లేనిపక్షంగా సిఐటియుగా ఆందోళన ఉధృతం చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్ధిన్‌భాషా, ఎంపిటిసి కాకు విజయ, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, దుత్తలూరు, సీతారామపురం మండల కార్యదర్శులు మల్లికార్జున, కోడే రమణయ్య, రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు భాషా, మొహద్దీన్, వెంకటేశ్వర్లు, నాయబ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అంగన్‌వాడీలు ర్యాలీ

కావలిలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రమైన అల్లూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో ఆదివారం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.26వేల కనీస వేతనాన్ని అంగన్‌వాడీలకు చెల్లించాలని పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్త సుభాషిని మాట్లాడుతూ తమ విన్నపాలను ఆలకించని జగన్మోహన్ రెడ్డికి క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలుపుతున్నామని, అందరికీ వెలుగులు అందించేందుకు లోకానికి వచ్చిన జీసస్ పుట్టినరోజున ముఖ్యమంత్రి మనసు కలిగి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. సిఐటియు అధ్యక్షులు కంచుపాటి విజయలక్ష్మి మాట్లాడుతూ ఇన్ని రోజులు నుండి నిరసన సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలపై సిఎం సానుకూలంగా వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో రోజుకోరీతిన వినూత్న తరహాలో నిరసనలు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ర్యాలీగా బయల్దేరి వైఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జగన్మోహన్ రెడ్డి మనసు మార్చి అంగన్‌వాడీ డిమాండ్లు నెరవేర్చుటట్లు చేయమని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు అల్లూరు టౌన్ కన్వీనర్ షేక్ రహీద్, ఎడుకొండలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. జగన్‌మామయ్యా మా టీచర్లకు జీతాలు పెంచండి అనిపిల్లలు పలకల మీద రాసి నిరసన తెలియజేశారు. కావలి పట్టణం వెంగళరావు నగర్ ఏరియాలో, ఇందిరా నగర్ సెంటర్లో, పిల్లలు, పిల్లల తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య, యూనియన్ నాయకులు టి.కళావతి, సిహెచ్ అనిత, జి.సుమ లత, డి సుభాషిని, డి.సుజాత, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ ఆదివారం అంగన్‌వాడీలు, హెల్పర్లు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిఐటియు, సిపిఎం, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ఆత్మకూరు డిపో వద్ద నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు నిర్వహించారు. నినాదాలు చేస్తూ ర్యాలీ భారీగా పాల్గొని కొనసాగించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, మండల అధ్యక్ష కార్యదర్శులు, ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య, జిల్లా కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి, సిఐటియు గౌరవ అధ్యక్షులు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొపోల్లు డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్‌లు ఈ కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగింది. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ మాట్లాడుతూ గత 13రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నైనా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తారని కోరుకుంటున్నామని తెలియజేశారు. లేనిపక్షంలో సమ్మె కొనసాగించి ఉధృతం చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

భువనేశ్వరీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : నారా భువనేశ్వరీ స్ఫూర్తితోనే ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని కంచర్ల కొండపనాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల మాధవి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కొండప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ కంచర్ల మాధవి నాగులవరం గ్రామంలో ఉన్న చర్చిలో వారికి చీరలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తండ్రి రుణం తీర్చుకునేందుకు చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి నారా భువనేశ్వరి స్ఫూర్తితో పేదవారికి సహాయం చేస్తున్నామని తెలిపారు. నాగులవరంలో నిర్మించిన నూతన శివాలయానికి తమ వంతు ఆర్థికసాయాన్ని చేశామని, ట్రస్ట్ పేరుతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు మాట్లాడుతూ కంచర్ల కొండప నాయుడు పేదవారికి సహాయం చేసే మంచి వ్యక్తి అని తెలిపారు. ఆయన బాటలోనే కూతురు నడపడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కంచర్ల వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, చర్చిలో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు : నేషనల్ కన్స్యూమర్ డే సందర్భంగా మండలంలోని రామదేవులపాడులో ఆదివారం వినియోగదారులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్‌మోహన్ మాట్లాడుతూ వస్తువును కొనుగోలు చేసేటప్పుడు వస్తువుపై ఎక్స్‌పైర్ డేట్ చూడాలన్నారు. నాణ్యతలేని వస్తువులను వాడకం చేయరాదని తెలిపారు. మల్లికార్జున, మధు, తిరుపాల్ రాజు పాల్గొన్నారు.

నేరస్థులను కాపాడుతున్న ఎంఎల్ఎ

మాట్లాడుతున్న అఖిలపక్షం నేతలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో హత్యలు, దాడులు, దౌర్జన్యాలు ఎక్కువై పోయాయని, వాటికి పాల్పడుతున్న వారందరూ కూడా వైసిపికి చెందిన నాయకులే అని, వీరిని మందలించాల్సిన ఎంఎల్ఎ, వారిని కాపాడే పనిలో ఉంటే, పోలీసులు మాత్రం "ఎంఎల్ఎ చెప్పిందే శిరోధార్యం" అంటూ పనిచేస్తున్నారని అఖిలపక్ష నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు పోలీసులకు జీతాలు ప్రభుత్వం ఇస్తుందా.. లేక ఎంఎల్ఎ ఇస్తున్నారా..అని ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో వారి మీడియా సమావేశం ఏర్పాటుచేసి, మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కావలి నియోజకవర్గంలో వైసిపి నాయకుల ఆగడాలు ఎక్కువై పోయాయని వారిని ఆదిలోనే నిరోధించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించబట్టే ముసునూరు ఆటోనగర్‌లో జరిగిన సూరిశెట్టి సురేష్ హత్యకు కారణమైందని తెలిపారు. గతంలో ముసునూరుకు చెందిన కరుణాకర్‌ను, ఉలవపాళ్ల పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజ, పైడి హర్షపై, దాడులు చేసింది వైసిపికి చెందిన వారే అని అన్నారు. నేడు సూరిశెట్టి సురేష్ హత్య కేసులో కూడా పాలుపంచుకుంది పుల్లా సుబ్బారెడ్డి, చలంచర్ల విజయకుమార్ వైసిపికి చెందిన వారేనన్నారు. ఇలా దాడులు జరుగుతూ ఉంటే ఎంఎల్ఎ పార్టీకి సంబంధం లేదంటూ చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సూరిశెట్టి సురేష్, సుబ్బారెడ్డిల ఇంటి విషయం గొడవ కూడా ఎంఎల్ఎకు, పోలీసులకు ముందుగానే తెలుసన్నారు. పోలీసులు ముందుగానే వీరిని మందలించి ఉంటే, ఈ హత్య జరిగేది కాదన్నారు. పోలీసులు ప్రయివేట్ పంచాయతీలు చేస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తెలిపారు. నేరాన్ని ప్రోత్సహించడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడుతున్న అఖిలపక్ష నేతలను కూడా ఎంఎల్ఎ, పోలీసులు బెదిరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో అనిఅఖిలపక్ష నేతలు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), కరవది భాస్కర్ (న్యూడెమోక్రసీ), కొప్పర్తి నాగరాజు (సిపిఐ), పొబ్బా సాయి విటల్ (జనసేన), బలిజేపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు వితరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తోటల చెరువు పల్లి గ్రామానికి ఏదైనా మంచి కార్యక్ర మాలు చేయాలన్న దృక్పథంతో ముందడుగు వేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలోనే ఒక మంచి ఫౌండర్‌గా యర్రంరెడ్డి పల్లె గ్రామప్రజల నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఆదివారం రూ.50,116 విరాళంగా అందించారు. ఎస్‌సి కాలనీలో క్రిస్మస్ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. కార్యక్రమంలో తోటల చెరువుపల్లి సర్పంచ్ పేర్నంపాటి పెద్దమౌలాలి, జానీ, మాజీ సర్పంచ్ మూల శ్రీను, సుంకే మాలకొండయ్య, పులి సురేష్, షేక్ చిన్న మౌలాలి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 33/2023
CCKR. Chits &Finance (P) LTD....
Ongole (వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) ..... వాది.
వర్సెస్
Valluri sumalatha & 3 Others.... ప్రతివాదులు
దావా సమన్లు
To
Opp : 3
Thota Madhu Sekhar
S/oChandra sekhar
Junior assistant municipality office,
Gudur (post &Mandal)
S.P.S.R Nellore District
Opp : 4
Donempudi kumuda,
W/o P. hemambharadhra mallikarjuna
Rao sub inspector of police ID NO. 49
(commuication) District police office
S.P.S.R Nellore.
పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 05-01-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
వాయిదాతేది :05.01.2024
Order by
DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : యువత బంగారుభవితకు, మానసిక పరిపక్వతకు క్రీడలతో ఎంతో తోడ్పాటును అందిస్తాయని, ప్రతిఒక్కరూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగస్వాములై ఉత్తమంగా రాణించే అత్యున్నత శిఖరాలకు చేరాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆవగాహన కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దూరాలోచన చేసి ఆడుదాం ఆంధ్రా లాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంతటి భారీ స్థాయిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రతి సచివాలయం, మండలం, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఇలాంటి క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో ఐదు రకాల క్రీడాంశాల్లో సుమారు 24వేలమంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, ఇంతస్థాయిలో నమోదుకు కృషి చేసిన అధికారులకు, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. బంగారుభవితకు, మానసిక పరిపక్వతకు క్రీడలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రణాళికాబద్ధంగా సచివాలయం వ్యవస్థ ద్వారా అందరూ క్రీడాకారులను ఈ క్రీడాంశాల్లో పాల్గొనేలా చేశారని, విజేతలకు నగదు బహుమతులు సైతం ప్రకటించారన్నారు. ఐపిఎల్ లాంటి 3నెలల క్రీడాంశాల్లోనే లక్షల ఆదాయం వస్తుందన్న విషయాన్ని యువత గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు వారి తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని, ప్రతీ సంవత్సరం ఇలాంటి క్రీడాపోటీలు నిర్వహిస్తారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికయ్యే క్రీడాకారులకు తాను పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని, సోమవారం నిర్వహించుకోనున్న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని ఎంఎల్ఎ మేకపాటి అన్నారు. ఆర్‌డిఒ కె.మధులత, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, షేక్ సర్దార్, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, మున్సిపల్ కమిషనర్, బి.నాగేశ్వరరావు, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, వార్డు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 29వ వార్డ్ బాపూజీ నగర్‌లోని ఆశానికేతన్ వీధిలో 40 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. పసుపులేటి సుధాకర్ అదేశాల మేరకు ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆయా కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందించారు. కావలి అభివృద్ధి చెందాలంటే "పసుపులేటి సుధాకర్" కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

CHANGE OF NAME
I, NELLORE SREEDHAR REDDY S/o Nellore lakshmi Narasimha Reddy (Old Name) Bearing Passport No. L1265086 resident of D.No. 16/3/1763,Rammurthy Nagar, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as
NELLORE SRIDHAR REDDY
S/o Nellore Lakshmi Narasimha Reddy (New Name)